క్లుప్తంగా

17న జిల్లా ఆవిర్భావ వేడుకలు

కర్నూలు కల్చరల్: ఈనెల 17న సాయంత్రం 5.30 గంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో కర్నూలు జిల్లా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గోళ్ల నారాయణ, టి.శ్రీనివాసరెడ్డి మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. 'కర్నూలు జిల్లా వైభవం' పుస్తకావిష్కరణ, కర్నూలు ప్రముఖులకు సత్కారం ఉంటుందన్నారు.

హౌసింగ్ చిరుద్యోగికి రాష్ట్ర స్థాయి పురస్కారం



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న వెంకటేశ్వర్లు

కర్నూలు(అర్బన్): జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా (అకౌంట్స్) విధులు నిర్వహిస్తున్న ఏ వెంకటేశ్వర్లు అందించిన సేవలకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లుకు కార్పొరేషన్ ఎండీ లక్ష్మీషా ప్రశంసా పత్రాన్ని అందించారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ నాగస్వామినాయక్

కర్నూలు(అర్బన్): నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహం -2లో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్‌ను ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నాగస్వామినాయక్ ప్రారంభించారు. వసతి గృహం సంక్షేమాధికారిణి కే శిరీష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ నేవీ ఆఫీసర్ గద్దం రామకృష్ణ, 21వ వార్డు కార్పొరేటర్ వైజే అరుణ, కామర్స్ అధ్యాపకులు విజయశేఖర్ పాల్గొన్నారు. అంతకుముందు కార్పొరేటర్ అరుణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కవితల పోటీలకు ఆహ్వానం

కర్నూలు కల్చరల్: జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మపై కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మపై ఉన్న ప్రేమను 25 లైన్లకు మించకుండా 94402 28999 నంబర్‌కు ఈనెల 30లోగా వాట్సాప్ చేయాలన్నారు. పోటీలకు 25 ఏళ్లలోపు వారు మాత్రమే అర్హులన్నారు.

దళితులపై దాడులను నివారించాలి

కర్నూలు(రూరల్): దళితులపై జరుగుతున్న దాడులను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె వెంకటరాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని కేకే భవనంలో '76 ఏళ్ల స్వాతంత్ర్యం- దళిత, గిరిజనుల అభివృద్ధి పట్ల పాలకుల వైఖరి' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు.

మణిపూర్ బాధితులకు అండగా నిలుద్దాం

కర్నూలు (టౌన్): మణిపూర్‌లో రెండు తెగల మధ్య గొడవల వల్ల వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని గిప్సన్ సెంట్రల్ బాప్టిస్టు చర్చి పాస్టర్ పి.కృపాదానం వెల్లడించారు. మంగళవారం మాట్లాడుతూ మణిపూర్ బాధితుల కోసం సీబీఎస్ఈ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, సోప్స్, డైపర్స్, శానిటరీ నాప్‌కిన్స్‌లను అందజేయాలని కోరారు. ఈనెల 20వ తేదీలోపు ఆర్ఎస్ రోడ్డులో ఏర్పాటు చేసిన కేంద్రంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో గిప్సన్ చర్చి కార్యదర్శి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభ

కర్నూలు(రూరల్): ఈనెల 13న శ్రీకాకుళం అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్క్వే మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనపరిచినట్లు జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు షేక్ అబ్దుల్లా, దావత్, ముషాహిత్ హుమరాయురం, అబ్దుల్ వహీద్ ఖలాద్‌లను ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు సాధించారన్నారు.

ప్లేట్లు, దుప్పట్ల పంపిణీ



ప్లేట్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కర్నూలు(అగ్రికల్చర్): వ్యవసాయంలో అద్భుతంగా రాణిస్తున్న రిటైర్డ్ మిలిటరీ అధికారులు బాలకృష్ణ యాదవ్, శాంసన్‌లను పసుపల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కే.శేషారెడ్డి, సీతఊ మురళీధర్‌చౌదరి, పరదీప్ ఫాస్ఫేట్ కంపెనీ (పీపీఎల్) ప్రతినిధులు మంగళవారం ఘనంగా సత్కరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు ప్లేట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరదీప్ కంపెనీ చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ చరణ్ బసు పాల్గొన్నారు.

'త్రివర్ణ' శోభితం

● వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం నగరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయపార్టీల కార్యాలయాలు, అపార్ట్‌మెంట్లు, గృహాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో త్రివర్ణ శోభితం ఆవిష్కృతమైంది. స్వేచ్ఛా వాయువులు అందించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు. దేశభక్తిగీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతీయ నాయకుల వేశధారణలతో విద్యార్థులు మెరిసిపోయారు. దేశానికి స్వాతంత్రం రావడానికి ప్రాణ త్యాగాలు చేసిన ప్రముఖుల గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు విశదీకరించారు. వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. – సాక్షి బృందం



విజ్ఞాన పీఠం ఎయిడెడ్ పాఠశాలలో..



రోటరీ క్లబ్, గ్రేటర్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో..



అంజికా శిశు కేంద్రంలో వికలాంగ విద్యార్థి నుంచి మొక్క అందుకుంటున్న మేయర్ రామయ్య



పెద్దాసుపత్రి యురాలజిస్టు సీతారామయ్యకు ప్రశంసాపత్రం అందిస్తున్న సూపరింటెండెంట్



కలెక్టర్ బంగ్లాలో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన



మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



కేడీసీసీ బ్యాంకు వద్ద జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ విజయమనోహరి



కేడీసీఎంఎస్ కార్యాలయంలో జరిగిన వేడకల్లో చైర్‌పర్సన్ సీహెచ్ శిరోమణి మద్దయ్య



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వద్ద సేవా సమితి నాయకుల వందన సమర్పణ



ఎస్‌డీపీ ఆధ్వర్యంలో..



సీపీఐ కార్యాలయంలో..



బీజేపీ కార్యాలయంలో..





జెడ్పీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మేయర్ రామయ్య, ఎమ్మెల్యేలు రాంభూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్



పాతబస్తీలోని గుమ్మజ్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్



టీడీపీ జిల్లా కార్యాలయంలో...



అటవీ శాఖ సంరక్షణ కార్యాలయలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీసీఎఫ్ రామకృష్ణ



డీఐజీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఐజీ సెంథిల్‌కుమార్



ఎస్పీ క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్



క్లస్టర్ యూనివర్సిటీలో జెండా ఎగరేస్తున్న వీసీ డీవీఆర్ సాయిగోపాల్



సీఈ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న సీఈ కబీర్ బాషా



ఏబీవీపీ ఆధ్వర్యంలో వాహనాలకు జాతీయ పతాకం స్టిక్కర్లను అతికిస్తున్న దృశ్యం



కర్నూలు నగర పాలక కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలను సత్కరిస్తున్న మేయర్ బీవై రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్



జిల్లా మైనింగ్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, అధికారులు



రాయలసీమ విశ్వవిద్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి ఆచార్య ఎ.ఆనంద రావు, రెక్టర్, రిజిస్ట్రార్



ఉర్దూ విశ్వవిద్యాలయంలో జెండాను ఎగుర వేస్తున్న వైస్ చాన్స్‌లర్ ఫజులుర్ రహమాన్, రిజిస్ట్రార్ బాయినేని శ్రీనివాసులు



జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషన్ అధ్యక్షులు కె.కిషోర్‌కుమార్

సంక్షేమ పథకాలతో ప్రతి గడపకు లబ్ధి

● ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

కర్నూలు(రాజ్‌విహార్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అర్హత ఉన్న ప్రతి గడపకు లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక 45వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. లేబర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేదోడికి మంచి జరగాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం చిన్నారికి మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రభుదాస్, జమ్మన్న, భాస్కర్‌రెడ్డి, షేక్, ఇర్ఫాన్, సాధిక్, జోషి, చందు పాల్గొన్నారు.



చిన్నారికి మూడు చక్రాల సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే

బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన అవసరం

కర్నూలు(అగ్రికల్చర్): బ్యాంకింగ్ వ్యవహారాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ శ్రీహరి సూచించారు. బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన ఆదిత్య విద్యాపీఠం విద్యార్థులకు మంగళవారం బహుమతుల అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే బ్యాంకుల్లో పొదుపు ఖాతాలు ప్రారంభించడం, ఖాతా నిర్వహించడం తదితర వాటిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ నాగమల్లేశ్వరుడు, ఆదిత్య విద్యానిలయం ప్రిన్సిపాల్ వాసుదేవయ్య, గుడ్‌షప్పర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

కర్నూలు(రూరల్): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.